క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం



నాయకులను కలిసిన ఈరలక్కప్ప

మడకశిర: వచ్చే ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ఆయన పట్టణంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన పలువురు పట్టణ ప్రముఖులు, వాల్మీకి సంఘం, మాదిగ దండోరా నాయకులు తదితరులను కలిసి వైఎస్సార్‌సీపీకి వచ్చే ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ రాష్ట్రాభివృద్ధికి కష్టపడి పని చేస్తున్నారని, ఆయనకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఆయన వెంట పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, బీసీసెల్ కార్యదర్శి సత్యనారాయణ, స్థానిక నాయకులు మంజు,తుకారామ్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ



రఫీక్‌ను పరామర్శిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం టౌన్: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత రఫీక్‌ను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పరామర్శించారు. ఇటీవల రాప్తాడు సిద్ధం సభలో తోపులాటతో రఫీక్ కాలు విరిగడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. చైర్‌పర్సన్, స్థానిక నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ అయూబ్ రఫీక్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు వీర, తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తున్న బాపూజీనగర్‌కు చెందిన జయరాములు అనారోగ్యంతో మరణించాడు. చైర్‌పర్సన్ ఇంద్రజ జయరాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ చిన్నమ్మ, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ లిక్కర్ మాయం!

- సెబ్ పోలీసుల నిర్వాకం



కారులో దొరికిన విదేశీ మద్యం

చిలమత్తూరు: తనిఖీల్లో దొరికిన మద్యాన్ని సెబ్ పోలీసులు మాయం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలు.. కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద 44వ నెంబరు జాతీయ రహదారిపై ఈనెల 7న నిర్వహించిన తనిఖీల్లో కర్ణాటక మద్యంతో పాటు విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకొని రెండు కార్లను సీజ్ చేశారు. కారులో దొరికిన మద్యం రెండు బాటిళ్లు, ఒక వైన్ బాటిల్‌ను ఎఫ్ఐఆర్‌లో చూపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తనిఖీల్లో దొరికిన కర్ణాటక, విదేశీ మద్యం ఏమి చేశారన్న ప్రశ్నలకు సెబ్ అధికారుల నుంచి సమాధానం కరువైంది. ఈ విషయంపై ఇన్‌చార్జ్ ఈఎస్ సుబ్రమణ్యంను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్‌లో స్పందించలేదు. అయితే జిల్లా అధికారి తనిఖీలు నిర్వహించిన వాహనంలోనే ఇలా మద్యం మాయం అవ్వడం సంచలనంగా మారింది. 10 లీటర్ల పైన మద్యం పట్టుబడితే నిందితుడిని రిమాండ్‌కు తరలించాలన్న నిబంధన ఉండగా, నిందితుడిని తప్పించేందుకు ఆ పని చేశారా లేక విలువైన మద్యం కావడంతో వాటిని దాచేశారా అనే విషయం తెలియాల్సి ఉంది.

అక్రమ రవాణాపై పోలీసుల విస్తృత దాడులు

పరిగి: మండలంలో బుధవారం ఇసుక, కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ఎస్ఐ సత్యనారాయణ నేతృత్వంలో పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. ఉదయం శ్రీరంగరాజుపల్లి గ్రామ సమీపంలో జయమంగళీ నది నుండి ట్రాక్టరులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బిందూనగర్, పైడేటి గ్రామాలలో రంగమ్మ, చిన్న అంజినప్ప అనే వ్యక్తులను అరెస్ట్ చేసి 71 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సెక్రటరీకి సన్మానం



రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్: వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డిని బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తన నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాతకు భరోసా

రైతులకు అండగా జగన్ ప్రభుత్వం

- వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ.287.71 కోట్ల సాయం
- వైఎస్సార్ ఉచిత పంటల బీమాతో రైతులకు రూ.79.29 కోట్ల లబ్ధి
- సున్నా వడ్డీ పంట రుణాల ద్వారా రైతులకు చేయూత
- ఇన్‌పుట్ సబ్సిడీ అందించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం
- 71 ఆర్బీకేల ద్వారా సేవలు

మడకశిర: రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలిచింది. గత 57 నెలల పాలనలో జగన్ ప్రభుత్వం రైతులకు ఉదారంగా సాయం అందించింది. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచింది. ఈపథకాలను ఏటా రైతులకు సకాలంలో అందించి ఆదుకుంది. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులను ఆదుకోవడంతో ఖరీఫ్, రబీ సీజన్లలో వ్యవసాయ పనులు సులభంగా చేసుకోవడానికి అవకాశం ఏర్పడింది.

వైఎస్సార్ రైతు భరోసా కింద భారీ సాయం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల హామీ మేరకు వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని క్రమం తప్పకుండా అమలు చేశారు.ఈపథకం కింద ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ.13,500 చొప్పున రైతుల ఖాతాల్లోకి జమ చేస్తోంది. నియోజకవర్గంలో ఐదేళ్లలో రైతులఖాతాల్లోకి ప్రభుత్వం రూ.287.71 కోట్లు జమ చేయడం గమనార్హం. నియోజకవర్గంలో ఎంతో మంది రైతులు వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా లబ్ధి పొందారు. గత ప్రభుత్వంలో రైతులకు పంటల బీమా సకాలంలో అందేది కాదు. అయితే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఏటా పంటల బీమా కింద సాయం క్రమం తప్పకుండా రైతులకు అందింది.

వైఎస్సార్ రైతు భరోసా ద్వారా లబ్ధి పొందిన రైతుల వివరాలు

సంవత్సరం	రైతులు	లబ్ధి (రూ.కోట్లల్లో)
2019-20	41,370	55.85
2020-21	45,763	61.78
2021-22	44,286	58.92
2022-23	43,614	58.87
2023-24	45,476	52.29

వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా లబ్ధి పొందిన రైతుల వివరాలు

2019-20	38,198	29.16
2020-21	27,822	15.65
2021-22	18,314	20.34
2022-23	23,165	14.14

రూ.11.45కోట్ల సున్నా వడ్డీ పంట రుణాలు

నియోజకవర్గంలోని 25,337 మంది రైతులకు రూ.11.45 కోట్ల సున్నా వడ్డీతో పంట రుణాలు మంజూరు చేసి ఆదుకుంది. ప్రభుత్వం వివిధ రకాలు పంట నష్ట పోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని కూడా అందించింది. భారీ వర్షాలు, కరువు,తుఫాన్‌ప్రభావంతో పంటలు నష్ట పోయిన రైతులకు ప్రతి ఏడాది ఇన్‌పుట్ సబ్సిడీ అందించడంతో ఊరట లభించింది. 2019 నుండి 2023 వరకు ప్రభుత్వం 937 మంది రైతులకు రూ.1.04 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించడం గమనార్హం.



కదిరేపల్లి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం

ఆర్బీకేల ద్వారా రైతులకు సేవలు

నియోజకవర్గంలోని రైతులకు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు అనేక రకాలుగా సేవలందిస్తున్నాయి. గ్రామస్థాయిలోనే ఆర్బీకేలను ఏర్పాటు చేయడంతో రైతులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుతున్నాయి. నియోజకవర్గంలో మొత్తం 71 రైతు భరోసా కేంద్రాలు రైతులకు సేవలందిస్తుండడం విశేషం. విత్తనాలు, ఎరువులతోపాటు మద్దతు ధరతో ఆర్బీకేల ద్వారా పంటలు కొనుగోలు చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఇంత పెద్ద పీట వేయలేదు.

రైతు పక్షపాత ప్రభుత్వం



ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఇంత పెద్ద పీట వేయలేదు. వైఎస్‌జగన్ సీఎం అయ్యాక రైతులకు మంచి రోజులు వచ్చాయి. రైతుల కష్టాలను గుర్తించిన ఏకైక సీఎం వైఎస్ జగన్. రైతు భరోసా ద్వారా రైతులకు ఈప్రభుత్వం అండగా నిలిచింది. –బోడప్ప,రైతు,ఫళారం,గుడిబండ

రైతులకు రూ.400కోట్ల సాయం



ప్రభుత్వంలో నియోజకవర్గంలోని రైతులకు ఉదారంగా సాయం అందింది. దాదాపు రూ.400 కోట్ల ఆర్థిక సాయం వివిధ పథకాల ద్వారా రైతులకు అందింది. రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమాతో పాటు ఇతర పథకాలను అర్హులైన రైతులకు అందించాం. –కృష్ణమీనన్,ఏడీఏ,మడకశిర

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న సమన్వయకర్త దీపిక

లేపాక్షి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్.దీపిక పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని పులమతిలో సర్పంచ్ అశ్వత్థనారాయణతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, స్థానిక నాయకులు కరియప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయండి

చిలమత్తూరు: జల జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మిషన్ జిల్లా అధికారి ధనుంజయ పేర్కొన్నారు. బుధవారం వైకేపీ కార్యాలయంలో జల్ జీవన్ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. మండలంలోని 11 గ్రామాల్లో 21 పనులు నిలిచిపోగా వాటిని పూర్తి చేయడానికి 11 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్నను బలపరచండి

- మంత్రి ఉషశ్రీచరణ్



వజ్రాలపేటలో పర్యటిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్, నాయకులు

పెనుకొండ: రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని బలపరచాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని నారాయణమ్మ కాలనీ, జీవీసీ కాలనీ, వజ్రాల పేటలో కౌన్సిలర్లు రామాంజనేయులు, సుధాకర్‌రెడ్డితో కలిసి ఇంటింటా తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేశారన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేత జగనన్న అని, టీడీపీ తప్పుడు మాటలకు మోసపోవద్దన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని, మరోసారి ఆయనకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు పాతర వేస్తారన్నారు.

కరువు బారిన పడి ప్రజలు నానా ఇబ్బందులు పడక తప్పదన్నారు. గతంలో చంద్రబాబుకు ఓటు వేసిన పాపానికి రైతులు ఇతర రాష్ట్రాల్లో కూలీలుగా మారిన విషయాన్ని మరచిపోవద్దన్నారు. జగనన్నకు ఓటు వేయడం ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలు దీర్ఘకాలం అందిపుచ్చుకోవాలన్నారు. పెనుకొండలో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ బోయసునీల్, కన్వీనర్లు బోయనరసింహ, నాగలూరు బాబు, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఏజీపీ భాస్కరరెడ్డి, న్యాయవాది నాగరాజు, ఎంపీపీ గీత, మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, సద్దాం, తయూబ్, శేషాద్రి, భాస్కర్‌నాయక్, నాయకులు జయశంకరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, గుట్టూరు ఆంజినేయులు, కొండలరాయుడు, కృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డి, ఫరీద్, బోయబాబు, గణేష్, మురళి, శ్రీరాములు, యాసిన్, రాము, నాయుడు,శంకరరెడ్డి, సుగుణాకరరెడ్డి, ప్రభాకరరెడ్డి, రాజశేఖరరెడ్డి, సిక్కతుల్లా, నేమతుల్లా పాల్గొన్నారు.

నేటి నుంచి మంత్రి పర్యటన

పరిగి: మండలంలో గురువారం నుంచి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పర్యటించనున్నారని ఆ పార్టీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు. తొలిరోజు కొడిగెనహళ్లిలో మంత్రి పర్యటన ప్రారంభిస్తారన్నారు. మోదా, శ్రీరంగరాజుపల్లి, పరిగి, ధనాపురం, పి నరసాపురం, విట్టాపల్లి పంచాయతీల్లో పర్యటన సాగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

దేశానికే ఆదర్శం వలంటీర్ వ్యవస్థ



అమరాపురంలో వలంటీర్లకు పురస్కారాలు అందిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం: ముఖ్యంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వలంటీర్లకు వందనం కార్యక్రమం ఎంపీడీఓ మునిస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల గుమ్మం వద్దకే అన్ని పథకాలను వలంటీర్ల ద్వారా చేరవేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో 50 కుటుంబాలకు ఒక వలంటీర్ వారి ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందిస్తున్న వలంటీర్ల సేవలు అమోఘమన్నారు. అదేవిధంగా వలంటీర్ల సేవలను గుర్తు చేసుకుంటూ ఉత్తమ సేవలు అందించిన వారికి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రలతో ఏటా సత్కరించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అంకితబావంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం వలంటీర్లకు సేవా వజ్ర, రత్న, మిత్ర అవార్డులతో పాటు శాలువా పూలమాలలతో ఎమ్మెల్యే తిప్పేస్వామి సత్కరించారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, కార్పొరేషన్ల డైరెక్టర్లు వీరక్యాతరాయప్ప, గగన, సుందర్‌రాజు, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు పరిశీలన

అమరాపురంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు, డిజిటల్ గ్రంథాలయ నిర్మాణాన్ని బుధవారంఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పరిశీలించారు. దళిత యువకులు అంబేడ్కర్ విగ్రహం, డిజిటల్ గ్రంథాయాన్ని ఏర్పాటు చేస్తుండడం హర్షణీయమన్నారు. అనంతరం దళిత నాయకులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

వలంటీర్లకు పురస్కారాల ప్రదానం

గుడిబండ: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం వలంటీర్ల వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఇంటి వద్దకే అందించడంలో వలంటీర్లదే కీలక పాత్ర అన్నారు. సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులు పొందిన వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రాదమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, ఎంపీడీఓ బంగారమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్ర, ఎంపీటీసీ సభ్యులు తౌసీఫ్, సురేష్, చంద్రప్ప, రాజు, సర్పంచులు కవితా ఓబన్న, లక్ష్మీనారాయణ, తిప్పేస్వామి,ఎస్సీసెల్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం



వలంటీర్లకు పురస్కారాలు అందిస్తున్న సమన్వకర్తలు బోయ శాంతమ్మ, టీఎన్ దీపిక

లేపాక్షి: వలంటీర్ల అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంటు, అసెంబ్లీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, టీఎస్ దీపిక పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక వైకేపీ కార్యాలయంలో వలంటీర్లకు వందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా సాకారం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడంలో వలంటీర్లు కీలకమన్నారు. కరోనా కష్టకాలంలో వలంటీర్లు సైనికుల్లా పనిచేశారన్నారు. అలాంటి వ్యవస్థను తొలగిస్తామని చంద్రబాబు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో పేదలకు అన్ని రకాల సేవలు వస్తుంటే చంద్రబాబు ఓర్వలేక పోతున్నారని, అలాంటి వారికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీడీఓ వాసుదేవగుప్త, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, లీలావతి, సర్పంచ్‌లు ఆదినారాయణ, అశ్వత్తనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు రథసారథులు

చిలమత్తూరు: వలంటీర్లు ప్రభుత్వ రథసారథులు అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. స్థానిక ఆర్బీకేలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వలంటీర్ల సేవలు ప్రజలకు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. అనంతరం సమన్వయకర్త దీపిక సేవారత్న, సేవా మిత్ర అవార్డులు పొందిన వలంటీర్లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారెడ్డి, సర్పంచ్‌లు సంధ్య, తిరుమలేష్, శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, సింగిల్ విండో చైర్మన్లు హనుమంతరెడ్డి, దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం



బూదిలిలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న చరణ్‌రెడ్డి

గోరంట్ల: వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారంబూదిలి, పాపిరెడ్డిపల్లి, రామన్నపల్లి గ్రామల్లో బుధవారం సర్పంచ్ బోయ రామాజినేయులు ఆధ్వర్యంలో ఆయన ఆత్మయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలసి చరణ్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేదలకు మరింత మంచి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి వైఎస్ జగన్‌మోహరెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కుర్చోబెట్టాలని కోరారు. జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, బూదిలి సొసైటీ అధ్యక్షుడు రఘురామిరెడ్డి, స్థానిక నాయకులు బూదిలి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రవీంద్రారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్ సాహెబ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, నార్శింపల్లి మాజీ సర్పంచ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పండ్లతోటలసాగును ప్రోత్సహించండి

రొళ్ల: మండల వ్యాప్తంగా ఉపాధి ద్వారా డ్రైలాండ్ హార్టికల్చర్ కింద పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని ఏపీఓ ఓబుళప్ప పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సాంకేతిక, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు.

బ్రహ్మరథోత్సవం ప్రశాంతంగా జరుపుకుందాం

హిందూపురం టౌన్: పేట వెంకటరమణ స్వామి బ్రహ్మ రథోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకుందామని తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 24న పేట వెంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం జరగనుందని, అన్ని వర్గాల వారు సహకరించాన్నారు. అధికారులు, హిందూ పరిరక్షణ సమితి సభ్యులు, మైనారిటీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

పావగడ: స్థానిక శారదా దేవి కంటి ఆస్పత్రిలో బుధవారం 20 మంది చిన్నారులు ఉచితంగా కంట పరీక్షలు నిర్వహించారు. వీరిలో మెల్ల కన్ను సమస్యతో బాధ పడుతున్న ఇద్దరిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

మడకశిర: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

పరిగి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి రాజేశ్వరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కర్నూలు జిలా నుంచి ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్‌కు డీటీ లక్ష్మీనరసింహ, సీఎస్‌డీటీ పోతన్న, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

రొద్దం: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎంపీపీ చంద్రశేఖర్, పెనుకొండ డీఎస్పీ షేక్ బాజీజాన్ సైదా పేర్కొన్నారు. బుధవారంనారనాగేపల్లి ఎస్సీ కాలనీలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ నాగార్జున, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య, రొద్దం నరసింహులు, మడకశిర హనుమంతు, యంగ్ ఇండియా వెంకటేశులు, ఎస్ఐ వలీబాషా, హైకోర్టు న్యాయవాది ప్రకాష్, నాగభూషణం, రామకృష్ణ, గంగాధర్, కంబాలప్ప, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహావిష్కరణ

అమరాపురం: కె.శివరం గ్రామంలో బుధవారం మహర్షి వాల్మీకి విగ్రహన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాల్మీకి కులస్తులు గ్రామంలో కుంభాలతో జలాన్ని తీసుకొచ్చి వాల్మీకి విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం వాల్మీకి సోదరులతో కలసి ఎంపీపీ ఈరన్న విగ్రహన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా వచ్చి వాల్మీకి విగ్రహానికి సమర్పించారు. ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ మంజుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాల్మీకి అడుగు జాడల్లో నడవాలన్నారు. అనంతరం అన్నదానం చేశారు. వైస్ఎంపీపీ క్రిష్ణమూర్తి, చిత్తప్ప, వాల్మీకి యువకులు పాల్గొన్నారు.